క్లుప్తంగా

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

కొండమల్లేపల్లి: రాష్ట్రానికి పసుపు బోర్డు, గిరిజన యూనివర్సిటీ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ నాయకులు సోమవారం కొండమల్లేపల్లి చౌరస్తా వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చెనగోని శివగౌడ్, కుంభం యాదగిరిగౌడ్, పాక నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని జర్నలిస్టుల ధర్నా

దేవరకొండ: రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు గాదె గిరిధర్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీడియా కమిషన్ ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్లు, రైల్వే పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఎన్నికలకు ముందు జర్నలిస్టులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో పన్నాల శ్రీను, సాయి, వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, మణి, నారాయణ, ఇలియాస్, మైనొద్దీన్ తదితరులున్నారు.

జిల్లా ఏర్పాటు చేయాలని అర్ధనగ్న ప్రదర్శన

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం సాయంత్రం జిల్లా సాధన సమితి సభ్యులు పట్టణంలోని సాగర్ రోడ్డులో గల మహాత్మా గాంధీ విగ్రహం వద్ద అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మురళీయాదవ్, జయరాజు, అంజయ్య, ఉషానాయక్, జోసెఫ్ తదితరులున్నారు.

ముదిరాజుల అభివృద్ధికి కృషి చేయాలి

వేములపల్లి: ముదిరాజు కులస్తుల అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ సోమవారం వేములపల్లి మండలంలోని రావులపెంట నుంచి మిర్యాలగూడ వరకు ముదిరాజ్ సంఘం నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముదిరాజ్‌లను బీసీ–ఏలో చేర్చాలని ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో పశుల రమేష్, యాట సైదులు, నారాయణ, ఉత్తెర్ల వెంకన్న, చీమల వెంకన్న, మల్లం లక్ష్మి, పిట్టల శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

త్రిపురారం: మండలంలోని చెన్నాయిపాలెం జెడ్పీహెచ్‌ఎస్‌లో 2003–04 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులతో పాటు ప్రస్తుత టీచర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సైదిరెడ్డి, సురేష్‌రెడ్డి, వెంకటనర్సయ్య, వీరారెడ్డి, మాలోతు దశరథనాయక్, సుబ్బమ్మ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

దేవరకొండ: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సోమవారం దేవరకొండ పోలీసులు పట్టుకున్నారు. చందంపేట మండలం మానావత్‌తండా నుంచి ఇసుకను ట్రాక్టర్లలో దేవరకొండ పట్టణం మీదుగా తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సతీష్ తెలిపారు.

మిర్యాలగూడ కోర్టులో 'స్వచ్ఛతా హీ సేవా'



మిర్యాలగూడ కోర్టు ఆవరణను శుభ్రం చేస్తున్న జడ్జిలు స్వర్ణలత, సుమబాల

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మిర్యాలగూడ కోర్టులో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. స్వర్ణలత, మొదటి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బీఎస్ఎస్ సుమబాల ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు కోర్టు పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంభం శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వాకిటి శ్రీనివాస్, ప్రభుత్వ న్యాయవాదులు కృష్ణప్రసన్న, దీపారాణి, లింగంపల్లి శ్రీనివాస్, జూనియర్, సీనియర్ న్యాయవాదులు తదితరులున్నారు.

జాతిపితకు ఘన నివాళి

జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని సోమవారం మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రాల్లో, గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీ చిత్రపటాలు, విగ్రహాల వద్ద నాయకులు, అధికారులు నివాళులు అర్పించారు. స్వాతంత్రోద్యమంలో గాంధీ అహింసా మార్గంలో పోరాడిన ఘట్టాలను గుర్తుచేసుకున్నారు. - సాక్షి నెట్‌వర్క్



మిర్యాలగూడ: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు



పెద్దఅడిశర్లపల్లి: గాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



గుర్రంపోడు: పిట్టలగూడెంలో నివాళులర్పిస్తున్న గురుకుల విద్యాసంస్థల జిల్లా ఇన్‌చార్జి ఫరీద్



తిరుమలగిరి: ఎంపీడీఓ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న ఎంపీపీ భగవాన్‌నాయక్ తదితరులు



హాలియా: గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి



మాడుగులపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న తహసీల్దార్ జమీరొద్దీన్, సిబ్బంది



వేములపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో పూలమాల వేస్తున్న ఎంపీపీ సునీత తదితరులు



మిర్యాలగూడ: కాంగ్రెస్ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న బత్తుల లక్ష్మారెడ్డి తదితరులు



త్రిపురారం: గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు



డిండి: ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



పెద్దవూర: గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆశా వర్కర్లు



కొండమల్లేపల్లి: మండల కేంద్రంలో నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు



చింతపల్లి: కుర్మేడులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



దేవరకొండ: గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు



అడవిదేవులపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ బాలాజీనాయక్



హాలియా: నాయుడుపాలెంలో నివాళులర్పిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు



గుర్రంపోడు: పూలమాల వేస్తున్న జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

మిర్యాలగూడ: పేదల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని షాబునగర్ ఏఆర్‌సీ గార్డెన్‌లో జీఓ నంబర్ 58 కింద నియోజకవర్గ వ్యాప్తంగా 460 మందికి మంజూరైన ఇళ్ల పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తిపాటి నవాబ్, నాయకులు బాసాని గిరి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..

వేములపల్లి మండలంలోని బుగ్గబావిగూడేనికి చెందిన కేతనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, నిమ్మల వెంకట్‌రెడ్డితో పాటు వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో వేములపల్లి మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ అనిరెడ్డి నాగలక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, నాయకులు ఇరుగు వెంకటయ్య, పుట్ట గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

క్రీడల్లోనూ రాణించాలి..

మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్‌నగర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్ –14, 19 బాలికల క్రీడలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ షకీనా, ఎంఈఓ బాలాజీనాయక్, సర్పంచ్ భోగవెల్లి వెంకటరమణచౌదరి, ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, జనార్దన్‌రెడ్డి, కత్తుల శంకర్, ఎంపీటీసీ బాలు తదితరులు పాల్గొన్నారు.

పరిపాలనా సంస్కరణలతో తెలంగాణ అభివృద్ధి

పెద్దఅడిశర్లపల్లి: సీఎం కేసీఆర్ చేపట్టిన పరిపాలనా సంస్కరణలు తెలంగాణ అభివృద్ధికి దోహదపడుతున్నాయని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం పెద్దఅడిశర్లపల్లి మండలంలోని ఘనిపల్లిలో ఏర్పాటు చేసిన మన ఊరు–మన ప్రభుత్వం–మన పథకాలు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు మండలంలో సుమారు రూ.15.93కోట్లతో ఏర్పాటు చేయనున్న బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, గుడిపల్లి మండల సాధన కమిటీ చైర్మన్, ఘనిపల్లి సర్పంచ్ మునగాల అంజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్, నర్సింహ, శీలం శేఖర్‌రెడ్డి, రంగారెడ్డి, ఎర్ర యాదగిరి తదితరులున్నారు.



ఘనిపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



దేవరకొండ: గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న ఆశా వర్కర్లు



మిర్యాలగూడ పట్టణంలో..

దేవరకొండ: తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 8వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా దేవరకొండ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం నుంచి ర్యాలీగా వచ్చిన ఆశా వర్కర్లు పట్టణంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి వినతిపత్రం అంజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో..

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని గాంధీ విగ్రహానికి సోమవారం ఆశా వర్కర్లు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు తిరుపతి రామ్మూర్తి, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి స్వర్ణ, తాహెర తదితరులున్నారు.

అడవిదేవులపల్లిలో..

అడవిదేవులపల్లి: ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఆశా వర్కర్లు గాంధీ చిత్రపటానికి వినతి పత్రం అందజేశారు.

సమ్మెకు మద్దతు..

మిర్యాలగూడ: దామరచర్ల మండల కేంద్రంలో ఆశా వర్కర్లు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ దామరచర్ల మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ సోమవారం మద్దతు తెలిపి మాట్లాడారు.

ప్రభుత్వానిదే బాధ్యత..

పెద్దవూర: ఆశా వర్కర్లు చేపడుతున్న సమ్మెలో ఎవరికి ఏం జరిగినా ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రజా నాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య అన్నారు. పెద్దవూర మండల కేంద్రంలో చేపడుతున్న సమ్మెలో ఆశా వర్కర్ కృష్ణవేణి అస్వస్థతకు గురైంది. కృష్ణవేణిని ఆయన పరామర్శించి మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలి

హాలియా: వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కార్యకర్తలు కృషిచేయాలని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. సోమవారం హాలియా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం(పాత ఐటీఐ)లో ఏర్పాటు చేసిన అనుముల మండలం, హాలియా మున్సిపాలిటీ ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల హైదరాబాద్ తుక్కుగూడ సభలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలను పార్టీ నాయకులు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్‌ఎస్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని అన్నారు. సమావేశంలో యువ నాయకుడు కుందూరు జైవీర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అనుముల మండల వైస్ ఎంపీపీ మాలే అరుణ, సీనియర్ నాయకులు యడవెల్లి నరేందర్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌనీ రాజారమేష్‌యాదవ్, కౌన్సిలర్లు గౌనీ సుధారాణి, పిల్లి అంజనేయులు, తక్కెళ్లపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి జానారెడ్డి

కేవీపీఎస్ వారోత్సవాలను జయప్రదం చేయాలి

హాలియా: కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) ఆవిర్భవించి 25 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో ఆవిర్భావ వారోత్సవాలను ఘనంగా నిర్వహించి జెండాలను ఆవిష్కరించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను పిలుపునిచ్చారు. సోమవారం హాలియా పట్టణంలోని సంఘం కార్యాలయంలో కేవీపీఎస్ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఇచ్చిన హామీ ప్రకారం మూడెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో మతోన్మాద దాడులు అధికమయ్యాయని, దళితులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దొంతాల నాగార్జున, దోరేపల్లి మల్లయ్య, వింజమూరి శివ, కందుకూరి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

చింతపల్లి: తమ సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారం 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా చింతపల్లి మండలంలో ఏఐటీయూసీ మండల నాయకుడు మాద్గుల సైదులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సాలమ్మ, యాదమ్మ, వెంకటమ్మ, రాములమ్మ, జుబేదా, రాధా తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడులో..

గుర్రంపోడు: తమ ఆందోళనలో భాగంగా మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం గాంధీ చిత్రపటానికి తమ వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేడి సైదులు, మండల శాఖ అధ్యక్షుడు వలిశెట్టి పద్మ, షేక్ ఖతీజాబేగం, రాములమ్మ, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

పెద్దవూర: వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి అన్నారు. సోమవారం పెద్దవూర మండల కేంద్రంలో నిర్వహించిన మండల ప్రవాస్ యోజన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి వచ్చే నిధులన్నీ కేంద్ర ప్రభుత్వానివే అని అన్నారు. అనంతరం మండలంలోని పిన్నవూర గ్రామానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలు ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంకణాల నివేదితారెడ్డి, మండల అధ్యక్షుడు ఏరుకొండ నర్సింహ, ప్రవాస్ యోజన మండల అధ్యక్షుడు అభి, నాయకులు చిట్టిమల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి

సంక్షిప్త సమాచారం

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

డిండి: కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు పున్న లింగమయ్య ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీలో సీనియర్ కార్యకర్తలను పట్టించుకోకపోవడంతో తాను రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు.

రూ.5 భోజనం ప్రారంభం

దేవరకొండ: పట్టణంలోని బస్టాండ్ సమీపంలో కేఎల్ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రూ.5 భోజనం కార్యక్రమాన్ని సోమవారం బీజేపీ రాష్ట్ర నాయకుడు కేతావత్ లాలునాయక్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో అంకూరి నర్సింహ, గుండాల అంజయ్య, బెజవాడ శేఖర్, గోపినాథ్, వేణు, పగిళ్ల సాగర్ తదితరులున్నారు.

సీపీఎం కృషి మరువలేనిది

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సీపీఎం కృషి మరువలేనిదని పార్టీ మండల కార్యదర్శి కొర్ర శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం తిరుమలగిరి మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరికి ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రవి, జగదీశ్, రవీందర్, విజయ, రంగా తదితరులు పాల్గొన్నారు.

కుట్టుశిక్షణ కేంద్రం ప్రారంభం

కొండమల్లేపల్లి: మండల పరిధిలోని కొల్‌ముంతల పహాడ్ ఎక్స్‌రోడ్డు వద్ద గాంధీ జయంతిని పురస్కరించుకొని విలేజ్ డెవలప్‌మెంట్ సొసైటీ(వీడీఎస్) ఆధ్వర్యంలో సోమవారం కుట్టుశిక్షణ కేంద్రాన్ని సర్పంచ్ ఆర్. రవినాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో వీడీఎస్ సంస్థ ప్రతినిధులు సీహెచ్. ప్రవీణ్, ఎల్. బాషా తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

చింతపల్లి: మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సన్నాయిల శ్రీశైలం, బొడ్డు శ్రీను కుటుంబాలను దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బొడ్డు శ్రీనుకు అతడి మిత్రులు రూ.67వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, సిరాజ్‌ఖాన్, ముచ్చర్ల యాదగిరి, లింగంపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

మిర్యాలగూడ అర్బన్: సెలవు దినాల్లోనూ తరగతులు కొనసాగిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్షులు ముడావత్ జగన్‌నాయక్ అన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా స్కూళ్లకు సెలవు ఉన్నప్పటికీ క్లాసులు నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలను బంద్ చేయించిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్యాసంస్థలు తమ ఇష్టానుసారంగా నడుపుతున్నా విద్యాశాఖాధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సుమన్, కిరణ్, నాగేష్, సైదులు, తరుణ్, రవి, ప్రసన్న, నాగపుష్ప, మౌనిక తదితరులున్నారు.

బీజేపీ గెలుపునకు కృషి చేయాలి

కొండమల్లేపల్లి: రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు కృషిచేయాలని ఆ పార్టీ ప్రవాస్ యోజన మండల ఇన్‌చార్జి కొత్తపాటి సతీష్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన మండల ప్రవాస్ యోజన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివద్ధి పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు బొడిగె సాంబశివగౌడ్, ఏనుగు వెంకట్‌రెడ్డి, అన్నెపర్తి యాదగిరి, కొత్త అంజిబాబు, పేర్ల జితేందర్, బోడ కష్ణ, శివకార్ బాలులాల్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం, సరుకులు అందజేత

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని తడకమళ్ల రోడ్డులో గల శ్రీసరస్వతి శిశు మందిర్‌లో గల మాధవ ఆవాసంకు హనుమాన్‌పేటకు చెందిన జూలూరు ఉమాశంకర్, శ్రీనివాస్ సోమవారం 4 క్వింటాళ్ల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిలుకూరి శ్యాం, కట్టా గిరి, స్వామి, శంకర్, న్యాయవాదులు మేక కుమార్‌రెడ్డి, రెడ్డిపల్లి సైదులు, నిర్వాహకులు తదితరులున్నారు.

బాట తవ్విన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

మాడుగులపల్లి: బాటను తవ్వి పొలానికి పైపులైన్ వేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మాడుగులపల్లి మండలంలోని అభంగాపురం, వేములపల్లి మండలంలోని బుగ్గబావిగూడెం గ్రామాలకు చెందిన పలువురు రైతులు సోమవారం డిమాండ్ చేశారు. వేములపల్లి మండలం బుగ్గబావిగూడేనికి చెందిన ఓ వ్యక్తి మాడుగులపల్లి మండలం అభంగాపురం శివారులోని తన పొలం నుంచి బుగ్గబావిగూడెం శివారులోని వ్యవసాయ భూమికి పైపులైన్ వేసేందుకు బాటను ప్రొక్లెయిన్‌తో తవ్వినట్లు తెలిపారు. విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

వ్యక్తిత్వ వికాస ట్రైనర్‌గా రమేష్

డిండి: సికింద్రాబాద్‌లోని మినర్వా గ్రాండ్ హోటల్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో డిండి మండల పరిధిలోని ఎర్రారం గ్రామానికి చెందిన లింగగిరి రమేష్ వ్యక్తిత్వ వికాస ట్రైనర్‌గా ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ నాగేశ్వర్‌రావు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30 రోజులపాటు శిక్షణ పొంది ట్రైనర్‌గా ప్రశంసా పత్రం అందుకున్నానని తెలిపారు.

అంగన్‌వాడీల సమస్యలపై సీఎం స్పందించాలి

దేవరకొండ: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెపై సీఎం కేసీఆర్ స్పందించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం దేవరకొండ ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 22రోజుల నుంచి అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వనం రాధిక, మమత, శాంతాబాయి తదితరులున్నారు.

గాంధీ విగ్రహానికి వినతి

మిర్యాలగూడ టౌన్: తమ సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ పట్టణంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి అంగన్‌వాడీలు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, సీఐటీయూ జిల్లా నాయకుడు తిరుపతి రాంమ్మూర్తి, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జేఏసీ నాయకురాలు బొందు పార్వతి, బైరెడ్డి రాణి, ఏఐటీయూసీ నాయకుడు వలపట్ల వెంకన్న, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి: అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె సోమవారం 22వ రోజూ కొనసాగింది. ఈ సందర్భంగా సమ్మెకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. అంతకుముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి చౌరస్తా వద్ద గాంధీ చిత్రపటానికి అంగన్‌వాడీలు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, దూదిపాల రేఖరెడ్డి, ఉట్కూరి వేమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండ: సమ్మెలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్‌రెడ్డి